## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్    శనివారం 5 జులై 2025    పేజీలు : 5  వెల : 2.00


## సంక్షేమ పథకాలలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాం



హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయ సమరభేరి సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ”రాబోయే రోజుల్లో అసెంబ్లీ సీట్ల సంఖ్య 150కి పెరగబోతోంది. మహిళా రిజర్వేషన్ రాబోతోంది. 60 మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యేలు కాబోతున్నారు. మీరు ఢిల్లీకి వెళ్లాల్సిన అవసరం లేదు.. మీ టికెట్ మీ ఇంటికే వస్తుంది. రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం” అని అన్నారు. “తెలంగాణలో మాకు తిరుగులేదని అహంకారంతో విర్రవీగుతున్న కల్వకుంట్ల గడీలను బద్దలు కొట్టి మూడు రంగుల జెండా ఎగరేశాం. ఇక్కడే ప్రజా పాలనకు నాంది పలికాం. ఈ ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చట అని, సంక్షేమ పథకాలు అమలు చేయదని, కలిసి ఉండరని చాలా మంది ప్రచారం చేశారు. కానీ నవ్విన వాళ్ల ముందు తలెత్తుకుని నిలబడి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాం. తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా తీర్చిదిద్దాం. కులగణనను పూర్తి చేసి బీసీల లెక్క తేల్చాం. దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాం. 18 నెలల్లో రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, పేదలకు సన్న బియ్యం, రైతు రుణమాఫీ చేసి రైతుల రుణ విముక్తులని చేశాం. వరి వేస్తే ఉరే అని ఆనాటి ప్రభుత్వం చెప్పింది%ా% కానీ వరి వేయండి సన్న వడ్లకు బోనస్ ఇస్తామని మేం చెప్పాం. దేశంలోనే అత్యధిక వరి పండించి తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టాం. ఒంటె పెదవుల కోసం నక్క ఎదురు చూసినట్లు రైతు భరోసా వేయొద్దని గోతికాడి నక్కలా ఎదురు చూశారు.పేదలకు రూ.5 భోజనం పెట్టే కార్యక్రమానికి ఇందిరమ్మ పేరు పెడితే.. కొందరు సన్నాసులు విమర్శలు చేస్తున్నారు. పేదల సంక్షేమం అంటేనే ఇందిరమ్మ.. ఇందిరమ్మ అంటేనే పేదల సంక్షేమం. మహిళా సంఘాలు పెట్రోల్ బంక్ లను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టాం.ఆత్మగౌరవంతో బ్రతికేలా చర్యలు తీసుకున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు తోంది. ఈ వేదికగా మహిళలకు పిలుపునిస్తున్నా%ా% స్వయం సహాయక సంఘాలలో చేరండి%ా% ఆర్థికంగా నిలబడండి. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం” అని రేవంత్ రెడ్డి చెప్పారు.

## తమిళనాడు ఎన్నికలు.. సీఎం అభ్యర్థిగా స్టార్ హీరో



వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీలన్నీ తమ కార్యకలాపాలను వేగవంతం చేశాయి. మరోసారి జెండా పాతాలని డీఎంకే ప్రణాళికలు రచిస్తోంది.దీనికి అనుగుణంగా పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో జోరు పెంచింది. తమ పనితీరుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. మరోసారి గెలపు తమదేనని డీఎంకే నేతలు ధీమాగా ఉన్నారు. మరోవైపు ఎలాగైన అధికార డీఎంకేకు చెక్ పెట్టాలని బీజేపీ-ఏఐఏడీఎంకే ప్లాన్లు వేస్తున్నాయి. అన్నామలైను అధ్యక్షునిగా తప్పించిన కమలం పార్టీ.. ఇప్పటినుంచే ఎన్నికల్లో గెలుపుపై ఫోకస్ పెట్టింది. ఇక మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో డీఎంకేకు కమల్ మద్దతు ఇవ్వడంతో.. ఆయనకు అధికార పార్టీ రాజ్యసభ ఆఫర్ చేసింది. ఈ పార్టీల సంగతి ఇలా ఉంటే.. తమిళ దళపతి విజయ్.. తమిళగ వెట్రి కళగం పార్టీతో అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగబోతున్నాడు. అవినీతిని అంతం చేసి, ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా విజయ్ పార్టీని స్థాపించారు.అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలలే టైమ్ ఉండడంతో విజయ్ స్పీడ్ పెంచారు. వరుసగా పార్టీ సమావేశాలను నిర్వహిస్తూ.. శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. తాజాగా టీవీకే కార్యనిర్వాహక కమిటీ సమావేశం జరిగింది. విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 300మందికిపైగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ తీర్మానాలను ఆమోదించారు. అందులో ప్రధానంగా.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ సీఎం అభ్యర్థిగా విజయ్ బరిలో ఉంటారనే తీర్మానాన్ని కమిటీ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఈ ఏడాది అగస్ట్ నుంచి డిసెంబర్ వరకు విజయ్ రాష్ట్రమంతా పర్యటిస్తారని పార్టీ నేతలు తెలిపారు.వచ్చే ఎన్నికల్లో టీవీకే పార్టీ బీజేపీ లేదా డీఎంకే పార్టీతో ఎలాంటి పొత్తు పెట్టుకోదని విజయ్ క్లారిటీ ఇచ్చారు. తొలుత పొత్తులపై నిర్ణయాన్ని తీసుకునే అధికారం విజయ్‌కే అప్పగిస్తూ కార్యనిర్వాహక కమిటీ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత డీఎంకే, బీజేపీ వంటి పార్టీలతో ఎటువంటి పొత్తు ఉండదని విజయ్ ప్రకటించారు. ఏదిఏమైనా తమిళనాడు సీఎం పోరులో మరో సినీ స్టార్ చేరారు. గతంలో ఎంజీ రామచంద్రన్, జయలలిత, విజయ్‌కాంత్ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. ఇక కమల్ హాసన్ పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. మరి విజయ్ తన పార్టీతో ప్రజలను ఏ మేరకు ఆకట్టుకుంటున్నారన్నది చూడాలి మరి.

## నిజంగానే సునామీ వస్తుందా

### ఊపిరి బిగబట్టి మరీ ఎదురు చూస్తున్న ప్రజలు..!




ప్రపంచవ్యాప్తంగా చాలామంది ప్రజలలో ఉత్కంఠ నెలకొంది త్వరలో భారీ, ప్రాణాంతక భూకంపం సంభవించవచ్చనే వదంతులలో దేశం మొత్తం ఆందోళన చెందుతున్న తరుణంలో ఈ వరుస ప్రకంపనలు వస్తున్నాయి.ఇదిలా ఉండగా.. నేడు (జూలై 5న) మెగా సునామీ విరుచుకుపడబోతోందా? జపాన్, ఫిలిప్పీన్స్ మధ్య ప్రాంతాన్ని ముంచెత్తనుందా? ‘జపాన్ బాబా వాంగా’ పేరుతో ప్రసిద్ధురాలైన ర్యో తత్సుకీ జోస్యం నిజమైతే అక్షరాలా అదే జరగనుంది! ‘ద ఫ్యూచర్ ఐ సా పేరుతో రాసిన పుస్తకంలో ఆమె ఈ మేరకు ఎప్పుడో హెచ్చరించారు. దీంతో, శనివారం నిజంగానే సునామీ వస్తుందా అంటూ ప్రపంచవ్యాప్తంగా చాలామంది ఊపిరి బిగబట్టి మరీ ఎదురు చూస్తున్నారు. ఈ జోస్యానికి సంబంధించిన వార్తలు, చర్చోపచర్చలతో రెండు రోజులుగా ఇంటర్నెట్ అక్షరాలా హోరెత్తిపోతోంది. ‘జూలై5డిజాస్టర్’ ఇప్పుడు ఆన్‌లైన్‌లో ట్రండింగ్‌లో ఉంది. ఈ భయాందోళనల నడుమ టోక్యో, సమీప ప్రాంతాల్లో విమాన తదితర ప్రయాణాలను జనం భారీగా రద్దు చేసుకుంటున్నారు. కరోనా ఉత్పాతాన్ని కూడా తుత్సుకీ ముందే ఊహించి చెప్పడం విశేషం! అప్పటినుంచీ ఆమె పేరు ప్రపంచమంతటా మార్మోగడం మొదలైంది. ఇక జూలై 5న వస్తుందని పేర్కొన్న సునామీ గురించి తన పుస్తకంలో 20 ఏళ్ల ముందే పేర్కొన్నారామె. ‘జపాన్, ఫిలిప్పీన్స్ నడుమ సముద్రగర్భం ఒక్కసారిగా బద్దలవుతుంది. ఆకాశహర్మ్యలను తలదన్నేంత ఎత్తున అలలు ఎగిసిపడతాయి. లక్షలాది మందికి ప్రాణగండం’ అంటూ వర్ణించారు. దాంతో ఇది కూడా నిజమవుతుందా అంటూ ఎక్కడ చూసినా అంతులేని ఉత్కంఠ రాజ్యమేలుతోంది. ప్రపంచమంతా ఎదురుచూస్తుంది ఏమవుతుందో అని, చూడాలి మరి.

## ఆరు నెలలకోసారి మహిళలకు

# ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి



కరీంనగర్ జిల్లా ప్రతి మహిళ ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య మహిళ కార్యక్రమం లో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.తిమ్మాపూర్ మండలం రేణికుంట రైతు వేదికలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే “ఆరోగ్య మహిళ” ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు.బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు.మాతా శిశు సంరక్షణ కేంద్రంతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలకు సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి సిజేరియన్ చేయించుకోవద్దని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగిన వారు తోటి మహిళలకు అక్కడ ఉన్న సౌకర్యాల గురించి వివరించాలని సూచించారు.రేణికుంట గ్రామస్తులంతా తమ పిల్లలను అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. శుక్రవారం సభ ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. పోషకాహారం స్టాల్ ను సందర్శించారు. వారితో ముచ్చటిస్తూ ఇంగ్లీషు పాఠాలను చదివించారు. చదవడంలో మెళకువలను నేర్పిస్తూ వారితో పాటు పాఠం చదివారు. ప్రాథమిక విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పూర్వ ప్రాథమిక విద్య జూలై నెల సిలబస్ ను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి అవసరమైతే అంగన్వాడీ కేంద్రం సేవలకు వినియోగించుకోవాలని సూచించారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్

## పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు



**-టిఆర్ఎస్ డి జిల్లా అధ్యక్షుడు నెరేళ్ళ జెపాల్...**

**జమ్మికుంట, జూలై 4(మనవార్త)**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా టిఆర్ఎస్ డి జిల్లా కమిటీ, మండల కమిటీలు గ్రామ కమిటీలు వేయనునట్లు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ జిల్లా అధ్యక్షుడు నెరేళ్ళ జెపాల్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కమిటీ లు ఎన్నికుంటున్నామని తెలిపారు. యువకులు, సీనియర్ నాయకులు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లో సభ్యత్వం తీసుకొని వారి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు పునాది వేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ నుండి అభ్యర్థులకు బీఫాం అందిస్తామని హామీ ఇచ్చారు.



## కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ రవి మాదిగ ఆధ్వర్యంలో
# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 4 (మనవార్త ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సన్యాసి బస్తీ బర్లిఫిట్ ఏరియాలో ఎమ్మార్పీఎన్ కమిటీ ఎన్నికలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు గా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో కొత్తగూడెం టౌన్ ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో దాసరి సారధి మాదిగ ఎం ఎస్ ఎఫ్ విద్యా ర్థి సంఘం జిల్లా ఇన్చార్జి సన్యాసి బస్తి బల్లి ఫీట్ ఏరియా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు దాసరి రమేష్ మాదిగఉపాధ్యక్షులుగా పెద్దపూడి అవినాష్ మాదిగప్రధాన కార్యదర్శి ముస్కుడి ప్రభు మాదిగప్రచార కార్యదర్శి ముస్కుడి మోసే మాదిగకార్యదర్శి గాయపాక శివ మాదిగఅధికార ప్రతినిధి పెద్దపూడి దుర్గాప్రసాద్ మాదిగ ఆముదాల బాలకృష్ణ గులాపురం వాసు లతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం జరిగింది మరియు జులై 7 నా మందకృష్ణ మాది గా పుట్టినరోజు ఘనంగా జరుపుకోవాలని మరియు ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం పండుగల జరుపుకోవాలని కమిటీ నిర్ణయించుకుంది జై మాదిగ జై జై మాదిగ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం వర్ధిల్లాలి. కొత్తగూడెం ఎం ఆర్ పి ఎస్ సన్యాసబస్తీ బర్లి ఫీట్ ఏరియా కమిటీ

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన బాధ్యతలు స్వీకరించిన డిఎంహెచ్ఓ విజయలక్ష్మి



**–మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ జేఏసీ నాయకులుమోదుగు జోగారావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 4 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి. ( డి ఎం హెచ్ ఓ )గా నూతన బాధ్యతలు స్వీకరించిన డా.జయలక్ష్మి ని కలెక్టరేట్ లో కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపి,గిరిజన ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ వర్షాకాలంలో ప్రజలకు వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టడంలో, ముందుగా ప్రజలకు వచ్చే వ్యాదుల పట్ల చైతన్యం పరచాలని కోరుతూ, మా జిల్లాకు మీరు గొప్పగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ ఘనంగా సన్మానించిన మాదిగ జే.ఏ. సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ,డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కో కన్వీనర్ మోదుగు జోగారావు

## వికలాంగుల ప్రాతినిధ్యానికి ప్రత్యేక చట్టం చేయాలని వినతి



**జహీరాబాద్, జులై 4 (మన వార్త):** స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యానికి శాసన సభలో ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొనింటి నర్సింలు డిమాండ్ చేశారు. పెండింగ్ పెన్షన్ మంజూరుకు ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చెయ్యాలని శుక్రవారం విహెచ్ జెవి ఆధ్వర్యంలో జహీరాబాద్ తహసీల్దారు పి దశరథ్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 43 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, వికలాంగులు అనేక సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. చేయూత పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న 24 లక్షల 85 వేల అర్హులు ఇంతవరకు పెన్షన్ మంజూరు కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల అధ్యక్షులు అహ్మద్, నాయకులు రాజ్ కుమార్, మచ్చెందేర్ తదితరులు ఉన్నారు.

## మెదక్ కోర్టు పిపి గా వెంకటేష్ నియామకం..



**–నిజాంపేట జూలై 4...**

**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన తాడెం వెంకటేష్,ను ప్రభుత్వం నియమించింది.గత కొద్ది రోజులుగా మెదక్ కోర్టులో అడ్వకేట్ గా విధుల్లో కొనసాగిన ఆయన కు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించినందుకు ప్రభుత్వానికి తోటి లాయర్లు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మెదక్ కోర్టు పీపీగా నియమితులైనందుకు తోటి స్నేహితులందరూ కలిసి గ్రామంలో మిఠాయిలు పంచి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకుంటూ స్నేహితునికి శుభాకాంక్షలు తెలిపారు.

## జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాల సీజ్
# సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



**–జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలు...**

**–డి.ఎస్.పి రఘు చందర్ సూచనలు...**

**జగిత్యాల జిల్లా: జులై 4 ( మన వార్త ప్రతినిధి (తోవీటి వెంకటస్వామి )**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డి.ఎస్.పి రఘు చందర్ సూచనల మేరకు జగిత్యాల పట్టణంలో నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద 50 వాహనాలను సీజ్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, నూతన నెంబర్ ప్లేట్లనే బిగిస్తూ,ఇకముందు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ గారు పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు ఎడవల్లి కృష్ణ అన్నకు. తెలిపిన దాసరి సాంబశివరావు రిపోర్టర్..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4. జులై ( మన వార్త ప్రతినిధి)**

ప్రముఖ విద్యావేత్త,మంచికి మారు పేరు,సేవ తత్పరుడు,అన్న అంటే నేను ఉన్న అని ముందు ఉండే వారు,ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన మంచి మనసున్న వారు,అనేక మంది పేదలకు అండగా ఉన్నారు,సేవ కార్యక్రమాలు,అన్నదానాలు,దేవాలయాలకు విరాళాలు,ప్రజా సేవలో రెండు పర్యాయాలు కొత్తగూడెం (ఎమ్మెల్యే) గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిన నిత్యం ప్రజల కోసం పరితపించే నాయకులు ఎడవల్లి క్రిష్ణ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు అనేకం జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను.

## జులై 9న జరగనున్న సార్వత్రిక సమ్మె జయప్రదానికై జేఏసీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**–హక్కులను కాపాడుకోవడానికి అందరూ ఒకటి కావాలి.కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 4( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కొత్తగూడెం కార్పొరేట్ లో సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నాడు రైటర్ బస్తి సివిల్ కార్యాలయం వద్ద జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ లో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యంత వేగంగా పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తుందని, దీనివల్ల కార్మిక శ్రమను దోపిడీ చేయడం ద్వారా పెట్టుబడుదారుల సంపద మరింత పెరుగుతుందని అందుకోసమే కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించిన కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని నాయకులు విమర్శించారు. 8 గంటల పని విధానం కాపాడుకోవడానికి, వేతనాల పెంపదలకు భేరసారాలు ఆడే హక్కులను నిలబెట్టుకోవడానికి, సంఘం పెట్టుకొని ఐకమత్యంగా పోరాడే హక్కును పటిష్టపరుచుకోవడానికి జరిగే సమ్మె లో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.దేశానికి స్వాతంత్రానికి ముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.కార్మిక వర్గం శ్రమించడం వరకే పరిమితం కాకుండా దోపిడీ చేసి పాలకవర్గాలను ఎదిరించే వర్గం అని అన్నారు.ఈ నెల 9వ తేదీన జరగనున్న సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్, ఐఎన్టియుసి నాయకులు సైమన్, సిఐటియు నాయకులు భూక్యా రమేష్, టి యు సి ఐ నాయకులు పి సతీష్ మరియు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో, బిల్లుల ఆమోదంకై అఖిలపక్షంతో రాష్ట్రపతిని, ప్రధానిని కలువాలని విజ్ఞప్తి..



**–పొలాస నరేందర్ మాజీ సర్పంచ్, మాజీ ధర్మకర్త, బి ఆర్ ఎస్ నాయకులు వేములవాడ...**

**వేములవాడ , జూలై 04 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన కార్యాలయంలో పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా బీసీ ముఖ్య నేతలతో అత్యవసర సమావేశం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకై,రాష్ట్ర ఉభయసభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బిల్లుల ఆమోదం పెండింగ్లో ఉందేనని,హైకోర్టు రిజర్వేషన్లు 30 రోజుల్లో ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన దృష్ట్యా,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు యన్.రామచందర్ రావు ను, సమన్వయంతో,సమాలోచనలు చేసి అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకువెళ్ళి ప్రధానిని,రాష్ట్రపతి నీ కలిసి ఒప్పించి,మెప్పించి చట్టబద్ధంగా,సంపూర్ణంగా పారపారదర్శకంగా,పటిష్టవంతంగా బిల్లుల ఆమోదం పొందేలా కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ కోరారు. కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా,ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని,ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికలను 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపిస్తామని చాలా సందర్భాల్లో పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎలాంటి సందేహం లేకుండా స్పష్టంగా ప్రకటిస్తున్నారని,స్థానిక ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా,శాస్త్రీయంగా 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలంటే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలుపడం తప్పనిసరి అని న్యాయ నిపుణులు,అనుభవజ్ఞులు,మేధావి వర్గాలు చెబ్తుతున్నందున చట్టబద్ధంగా , శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు జరిగేలా,ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఎన్నికలు జరపాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు.పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంకై రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు బీజేపీ అధ్యక్షులు యన్.రామచందర్ రావులు సమన్వయంతో అఖిలపక్ష నేతలను డిల్లీకి తీసుకువెళ్ళి ప్రధానిని, రాష్ట్రపతి నీ ఒప్పించి,మెప్పించి చట్టబద్ధంగా, శాస్త్రీయంగా బీసీ బిల్లులు ఆమోదింపజేసి స్థానిక ఎన్నికలను బి నిర్వహించాలని,బీసీ రిజర్వేషన్ల అమల్లో తేడాలు జరిగితే రాబోవు రోజుల్లో,రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తీవ్రంగా నష్ట పోతారని,బీసీ వర్గాలు క్షమించరని నరేందర్ అన్నారు.సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్,జిల్లా బీసీ నేతలు అంబాటీ సంతోష్,సిహెచ్.రామస్వామి గౌడ్,ఉయ్యాల భూమయ్య,కుంభం రవి,నిమ్మగడ్డ శ్రీనివాస్,మ్యాన రాజేష్,అన్నారు ఇస్తారి, ఎట్టెం సాయి కృష్ణ, కైరి పర్శరాములు,సంసాని శ్రీధర్,గోగికారి శ్రీను,కంసని వెంకటేష్,మెందికారి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళన సభకు భారీ వాహనాలతో బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్,జులై 4,(మన వార్త ప్రతినిధి రాజు)**

హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ,పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే ముఖ్యతిధిగా విచేస్తున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై 3వేల మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు...

## ప్రతిపక్షాలపై కక్ష సాధింపులు మానుకొని అభివృద్ధికి కృషి చేయాలి...




**–పాత పనులకు కొబ్బరికాయలు కొట్టుడు కాదు దమ్ముంటే కొత్త నిధులు తేవాలి. మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి...**

**–రామాయంపేట...**

**జులై 4 (మన వార్త ప్రతిని నరేందర్)**

మెదక్ మెడికల్ కళాశాల తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని, పాత పనులకు కొబ్బరికాయలు కొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో కేటాయించిన నిధులకే మళ్ళీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఆరోపించారు. దమ్ముంటే కొత్త నిధులు తీసుకురావాలని ఎమ్మెల్యే రోహిత్ రావుకు సవాల్ విసిరారు, కాంగ్రెస్ పాలన కొత్త సీసాలో పాతసారగా మారిందని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రతిపక్షాలపై కేసులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. మెదక్ జిల్లాకు వంద సీట్లతో బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 50 సీట్లు కొడంగల్ తరలించారని ఆరోపించారు. ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు మానుకొని అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సొసైటీ చైర్మన్ బాధే చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుట్టి యాదగిరి, చంద్రపు కొండల్ రెడ్డి, ఎస్.కె అహ్మద్, ఉమామహేశ్వర్, నిజాంపేట మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఉమామహేశ్వర్, కాత్రియాల శ్యాములు రాజేంద్ర గుప్తా, సుభాష్ రాథోడ్, మైలారం బిక్షపతి, డాకి శ్రీనివాస్, శ్రీకాంత్ సాగర్, పాతూరి సాయి, ఐలయ్య, మల్లేశం, కన్నాపురం కృష్ణ గౌడ్, స్వామి, భానుచందర్, రాములు, నాగార్జున, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి..



**–జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి నారాయణ...**

**జగిత్యాల జిల్లా: జులై 4: మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పలు రికార్డులను, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు రెగ్యులర్ గా హాజరు కావాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుమందు పదార్థాలకు దూరంగా ఉండాలని, లేనిచో భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే నేర ప్రవృత్తి పెరుగుతుందన్నారు. త్వరలోనే అన్ని జూనియర్ కళాశాలల్లోని తరగతి గదుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు జరుగుతుందన్నారు. విద్యాబోధనలో నాణ్యత కోసం ప్రతి తరగతి గదిలో సీసీ కెమెరాలు అమర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. శ్రీవాణి అధ్యాపకులు అత్తినేని శ్రీనివాస్, యముల శ్రీనివాస్, మహమ్మద్ నవాబ్, వేనపెల్లి సంధ్య, పురాణం శ్రీధర్, బాసని నరేష్, దమ్మయ్య గారి శ్రీకాంత్, గగడం రచన, కేశవేణి శ్రీనివాస్, నగునూరి పూర్ణిమ, కడారి అనూష, లైబ్రేరియన్ ఆవారి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఎంబీసీ నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై ఉచిత శిక్షణ, దరఖాస్తులకుఆహ్వానం




**–జూలై 4 మన వార్తా ప్రతినిధి...**

**జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నాజిమ్ అలీ అప్సర్**

తెలంగాణ రాష్ట్ర అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వివిధ నైపుణ్యాలపై హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, రెజ్యూమ్ బిల్డింగ్, కమ్యూనికేషన్ ఫౌండేషన్, మాక్ ఇంటర్వ్యూలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డింగ్, మెంటల్ వెల్ బీయింగ్ ట్రైనింగ్‌పై శిక్షణా తరగతులు హైదరాబాద్ లో ఉచిత ఇస్తామని ఆయన వెల్లడించారు. ఈ శిక్షణా తరగతులు నాలుగు రోజులు ఉంటుందని, అలాగే శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్, భోజన వసతి సదుపాయము కల్పిస్తామని తెలిపారు. శిక్షణకు డిగ్రీ ఉత్తీర్ణత సాధించి 21 నుంచి 30 ఏండ్ల లోపు ఉండాలని అన్నారు. ఎంబీసీ కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని చెప్పారు. ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి ఏడాదికి రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షలకు మించరాదని తెలిపారు. అభ్యర్థులు జులై 3వ తేదీ నుంచి జులై 12 వరకు ఎంబీసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలను నాగర్ కర్నూల్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జులై 14వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని ఆయన వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులు మెరుగైన ఉపాధి,ద్యోగఅవకాశాలకోసం హైదరాబాద్ లో ఉచితంగా అందించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య..



**గంభీరావుపేట. జులై 4 మన వార్త ప్రతినిధి.**

ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు. యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి వేడుకలను గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అమరజీవి కొమరయ్య అందుకో జోహార్లు కొమురయ్య అంటూ నినాదాలు చేశారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తి తెలంగాణ ఉద్యమాల చరిత్రలో స్థిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. 1946 జూలై 4న దేశముకులు దొరల అణచివేతలపై తిరుగుబాటు చెలరేగిన సమయంలో కడవెండిలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలో దొడ్డి కొమురయ్య ధ్వజమెత్తాడు. ముందు వరుసలో ఉండి నినాదాలు చేస్తున్న దొడ్డి కొమరయ్యకు గుండెల్లో బుల్లెట్లు దిగాయని, అయినా భయపడకుండా పిడికిలి బిగించి జై ఆంధ్ర మహాసభ అంటూ చివరి శ్వాసలోనూ ఉద్యమ నినాదాలు పలికాడని ఆయన చేసిన సేవలను కొనియాడాడని కృష్ణకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లేశం యాదవ్,యాదవ సంఘం నాయకులు కోట లింగం యాదవ్ కొండి దేవేందర్ యాదవ్ మామిడ్ల రాజు యాదవ్ చీకుటి మహేష్ యాదవ్ పిల్లి మల్లయ్య యాదవ్ గుడికాడి శ్రీకాంత్ యాదవ్ రమేష్ యాదవ్ గుడికాడి బాలయ్య మాలవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకుని



**–ప్రభుత్వ సాయం పొందండి...**

**–గంభీరావుపేట. జులై 4 మన వార్త ప్రతినిధి...**

**–చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి...**

కలెక్టర్ సందీప్ కుమార్ ఝాఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మరియు చెక్ డ్యాంల నిర్మాణం కు లోతు వాగు పరిశీలనఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించు కోవాలని.. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేట మండలం గోరంటాల, ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, వీర్నపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిర్ణీత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. విడతల వారిగా మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే చేయాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటన లో డీఆర్డీఓ శేషాద్రి, ఎంపీడీవోలు తాసిల్దార్లు, సంబంధిత అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ మీడియా సలహా మండలి అధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్టు ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..



**–నియామక ఉత్తర్వులను జారీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్...**

**ఇల్లంతకుంట జులై 04 (మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా సలహా మండలి చైర్మన్ గా సీనియర్ జర్నలిస్టు,ద న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ పొలిటికల్ ఎడిటర్ ఐరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులైనట్లు శుక్రవారం రోజున అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీ మీడియా సలహా మండలి అధ్యక్షుడిగా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఐరెడ్డి శ్రీనివాస్ నియామకం పట్ల మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్,సీనియర్ పాత్రికేయుడు మారుపాక అనిల్ కుమార్ తో పాటు ఇల్లంతకుంట మండల జర్నలిస్టులు తోటి మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ మా తోటి జర్నలిస్టు రాష్ట్రస్థాయి పదవిలో కొనసాగడం అభినందనీయమన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



**గంభీరావుపేట. జూలై 4 మనవార్త ప్రతినిధి...**

మండల కేంద్రంలోని శుక్రవారం రోజు "సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ పై అవగాహన సదస్సు"లో భాగంగా , ఎస్సై రమాకాంత్ గంభీరావుపేట ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. మంచి ప్రణాళికతో చదివితే మంచి ఉద్యోగాలు సాధించవచ్చని ఎస్సై తెలిపారు, . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, సైనిక్ గ్రూప్ అకాడమీ వారు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అకస్మాసిక తనిఖీ..



**గంభీరావుపేట. జులై 4 మన వార్త ప్రతినిధి..**

గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మల గ్రామంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి, వినోద్ కుమార్ విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతులు, సదుపాయాలు పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది, మండల వనరుల కేంద్రం సందర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగారం, డీఈవో సిసి మధు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం సభ



**శంకరపట్నం:జూలై04(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం గుడాటిపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ,,తల్లులు పిల్లలు సరైన పోషకాహారం తీసుకోవాలని,ఆరు నెలలు దాటిన పిల్లలకు ఎలాంటి ఆహారం ఏ విధంగా అందించాలో వివరించారు. పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించవద్దని,ఐదేళ్లలోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం ద్వారా ఆటపాటల ద్వారా విద్య నేర్పించడం జరుగుతుందని తద్వారా మానసికంగా శారీరకంగా సామాజికంగా మంచి ఎదుగుదల ఉంటుందని పేర్కొన్నారు. షుగర్ బోర్డు గురించి క్లుప్తంగా వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ,,ఆరోగ్య మహిళ సేవలను వినియోగించుకోవాలని పరీక్ష చేయడం ద్వారా ముందే వ్యాధిని అరికట్టవచ్చని వివరించారు. మండలంలోని వంకాయగూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గీత, అంగన్వాడీ టీచర్ సునీత,ఏఈవో కీర్తన,ఆశ,ఆయా,తల్లులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్, రెవెన్యూ భూముల వివాదాల పరిష్కారం– తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రా రెడ్డి



**తూప్రాన్ జులై 4 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో శుక్రవారం ఫారెస్ట్ మరియు రెవెన్యూ భూముల వివాదాలపై ఇరు శాఖల అధికారులతో ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫారెస్ట్ ,రెవెన్యూ మధ్య ఉన్న వివాదాస్పద భూములకు వెంటనే హద్దులు నిర్ణయించి పరిష్కార మార్గం చూడాలన్నారు. అవసరమయితే ఇరు శాఖల అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి వివాదం లేని భూములుగా చేయాలని తెలిపారు. తహసీల్దార్లు ప్రతి సర్వే నంబర్ లను పరిశీలించి త్వరితగతిన వివాదాస్పద భూములకు చెక్ పెట్టాలని ఆర్డిఓ ఆదేశించారు. ఈ సమావేశం లో తూప్రాన్ డివిజన్ తహసీల్దార్ లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల సర్వేయర్లు, మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..



**–ఎంపీడీవో రాజిరెడ్డి...**

**నిజాంపేట్ జూలై 4 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో రాజిరెడ్డి పర్యటించి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే ప్రతి వారం నీటి తొట్టిలను శుభ్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత, అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు..



**నిజాంపేట జూలై 4 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకు నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లు హాజరవుతున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,బాజా రమేష్, వై వెంకటేషం,బోమ్మన మల్లేశం, కాకి రాజయ్య, బిక్షపతి,మెట్టు వెంకట్,ఎల్లా గౌడ్,శ్రీనివాస్, భరణి, రవి, తదితరులు

## ఉప్పల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన లింగసాని పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**జులై 4 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి మండలంలోని లింగసాంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాదులోని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ని ఈరోజు వారినివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి లింగసాని పల్లి గ్రామంలోనిర్మాణంలోఉన్నదేవాలయానికిసహకరించమని కోరగా తప్పకుండా సహకరిస్తానని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాములు ,శేఖర్ రెడ్డి, భీమయ్య ,అజయ్, గోపాల్ నాయక్,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, నిరంజన్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిని కలిసిన రాజభద్రయ్య



**హసన్ పర్తి జులై 04(మనవార్త ప్రతినిధి):**జాతీయ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేంద్ర పాల్ గౌతమ్ ను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంతో కలిసి హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో స్వాగతం పలికారు.హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో అఖిల భరత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సారథ్యంలో శుక్రవారం జరుగబోయే ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాజేంద్ర పాల్ గౌతమ్ హాజరు కానున్నారు.ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా ముఖాముఖి సమావేశం కానున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లి సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే విధంగా కృషి చేయాలన్నారు.ఎల్బీ స్టేడియంలో మల్లికార్జున ఖర్గే ఇచ్చే సందేశాన్ని ప్రతి గ్రామానికి,ప్రతి బూత్ స్థాయికి చేరవేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సూరపునేని నాగేశ్వర్ రావు, హైదరాబాద్ సిటీ ఎస్సి సెల్ అధ్యక్షులు రాజ్,ఉసిల్ల నర్సింగ రావు, దేవేందర్, కొండల్ రెడ్డి, అచ్యుత్ రమేష్ బాబు, బర్రె రాజ్ కుమార్, జెల్లపెల్లి నరేందర్, డబ్బేటి రమేష్, అర్షం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ గా రవీందర్ గుప్తా ప్రమాణస్వీకారం



**తూప్రాన్ జులై 4 (మన వార్తా ప్రతినిధి,పి. ఆంజనేయులు గౌడ్)** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ పాలకవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గా తూప్రాన్ పట్టణానికి చెందిన పల్లెర్ల రవీందర్ గుప్తా, కమిటీ డైరెక్టర్లతో ఈవో విజయ రామారావు ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార అనంతరం దేవస్థాన కమిటీ చైర్మన్ గా రవీందర్ గుప్తా తన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఆలయ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఆలయ అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కాలు అంబర్ ప్యాకెట్లు విచ్చలవిడిగా అమ్మకాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 4( మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ మండలం పరిసర ప్రాంతాలు చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా కుక్క ప్యాకెట్లు అంబర్ ప్యాకెట్లు కనిపిస్తున్నాయి ప్రభుత్వం గుట్కా డ్రగ్స్ తదితర వాటిపై నియంత్రించాలని ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న అడ్డదారిలో సంపాదన కోసం పైసలకు కక్కుర్తి పడి వారి జేబులు నింపుకోవడం కోసం ప్రజల జీవితాలను వారి కుటుంబాలను కొంతమంది వ్యాపారులు కొల్లగొడుతున్నారు వారి ఆరోగ్యాలతో చలగాటమాడుతున్నారు అడ్డదారుల్లో దొంగ దారుల్లో రవాణా చేస్తూ ఎవరెడ్డొస్తే మాకేంటి అనే రీతిలో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు వీరి వ్యాపారాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది బ్యాగులకు బ్యాగులు సంచులతో సంచులు మూటలకు మూటలు తెస్తూనే ఉన్నారు అధికారుల కళ్ళు కప్పిమరి వారి వ్యాపారాన్ని సాగిస్తున్నారు బట్టి కోట్లల్లో టీ కోట్లల్లో కిరాణా షాపుల్లో బెల్ట్ షాపులలో ఒకటేమిటి వారికి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ వారి తోటి అమ్మకాలను కొనసాగిస్తున్నారు ఎవరి ఆదాయం వారిది ఎవరి కుటుంబాలు కరాబ్ అయితే వారికి ఏంటి ఎవరి జీవితాలు ఆగం అయితే వారికి ఏమిటి అనే రీతిలో వారి వ్యాపారాలను సాగిస్తున్నారు ఇట్లాంటి వ్యాపారాలకు అడ్డుకట్టలు వేసేది ఎవరు ప్రజా ఆరోగ్యం కొరకు ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో విధాలుగా ఎన్నో రకాలుగా ప్రజా జీవితాలను బాగు చేయాలని కార్యక్రమాలు చేపడుతుంటే అడ్డదారిలో అక్రమంగా ఆదాయం కోసం ఆకులాడే వారిని ఎవరు పట్టుకుంటారు అని ప్రజలు అంటున్నారు అనుకుంటున్నారు

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ జన్మదిన వేడుకలు



**హసన్ పర్తి జులై 04(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం 66వ డివిజన్ హసన్ పర్తి బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినికుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినం ఘనంగా నిర్వహించరు ఈ సందర్బంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజినికుమార్ కేకు కట్ చేసి మాట్లాడుతూ నమ్మిన ప్రతి కార్యకర్తకి నేనున్నానంటూ ముందుండే నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు అని మాధవసేవే ప్రజా సేవగా నిరంతరం పాటుపడే మా జననేత ఎర్రబెల్లి దయాకర్ రావు అని మాజీ మంత్రి ఆరోగ్యం గా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు రానున్న రోజుల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వంమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 66 డివిజన్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రమోహన్,నాగరాజు,జన్ను కిషన్,వల్లాల శ్రీకాంత్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య సేవలు భేష్..ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డుకు ఎంపికవడం అభినందనీయం..



**-కలెక్టర్ ను కలిసిన ఆదర్శ మండల సమాఖ్య సభ్యులు..**

**ఇల్లంతకుంట జులై 04 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు భేష్ అని శుక్రవారం రోజున కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు.మండల సమాఖ్య కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డుకు ఎంపిక కాగా,జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత,రికవరీ,క్రమం తప్పకుండా సమావేశాల నిర్వహణ,సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పై జిల్లా కలెక్టర్ అభినందించారు.ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్యకు నిరంతరం ఆదాయం వచ్చేలా గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలనిడీఆర్డీఓ శేషాద్రిని కలెక్టర్ ఆదేశించారు.గ్యాస్ ఏజెన్సీతో మండల సమాఖ్య ఆర్థికంగా మరింత బలపడుతుందని పేర్కొన్నారు.మండల సమాఖ్య బాధ్యులు ఎస్.హెచ్.జీ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డీ.ఆర్డీ.ఓ శేషాద్రి,డి.పి.ఎం.వంగ రవీందర్,ఏపీఎం వాణి ఎస్ హెచ్ జీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ జులై 04(మనవార్త ప్రతినిధి):**ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ వివరాల నమోదు రిజిష్టర్, మందుల నిల్వ గది,కార్యాలయం గది, ల్యాబోరేటరీ గది,రికార్డు, ఇన్ పేషంట్ వార్డు ను తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ వార్డు లో చికిత్స పొందుతున్న మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది గర్భిణులు వస్తున్నారు,వైద్యులు,ఆశా కార్యకర్తలు గర్భిణుల గురించి పర్యవేక్షణ చేస్తున్నారా,పీహెచ్సీకి రెగ్యులర్ చెకప్ కి వస్తున్నారా అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి ఎలా నమోదు,ఇ-ఔషధీ పోర్టల్ లో పీహెచ్సీకి కావాల్సిన మందుల ఎలా నమోదు చేస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇండెంట్ నమోదు ను ప్రత్యేకంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు వైద్య సేవలను అందుకునే విధంగా చూడాలని వైద్యులు సిబ్బందికి సూచించారు.అదేవిధంగా గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేలా వైద్యులు సిబ్బంది ఆశా కార్యకర్తలు పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,కాజీపేట తహసీల్దార్ భావు సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ జులై 4 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)**తూప్రాన్ మున్సిపాలిటీలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్),వెల్దుర్తి మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల పాఠశాలల ను, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను . శుక్రవారం కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు.పాఠశాల, కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, డార్మెంటరీ, స్టోర్ రూంలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీలించిన కలెక్టర్ కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు.నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ తో.. బాధితులకు ఊరట..హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**-లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందించిన ఎమ్మెల్యే కౌశిక్...**

**వీణవంక జులై 4 (మన వార్త విలేకరి) :** నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు కొంతమేర ఊరట కలిగిస్తున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ మండలం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో ఆయన శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. బేతిగల్, నర్సింగాపూర్, వీణవంక, రెడ్డిపల్లి, ఘన్ముక్ల, మల్లన్న పల్లి, బొంతపల్లి, గంగారం, ఎలబాక, చల్లూరు, ఇప్పలపల్లి, మామిడాలపల్లి, మల్లారెడ్డిపల్లి, దేశాయిపేట, కిష్టంపేట, నరసింహులపల్లి, శ్రీరాముల పేట, హిమ్మత్ నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు రూ.14 లక్షల, 88 వేల 500 విలువ చేసే చెక్కులను ఆయన ఆయా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి చెక్కులను వీలైనంత తొందరగా అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. 2014 కంటే ముందు సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఎవరికి తెలిసేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ బడ్జెట్ను పెంచారని గుర్తు చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల వైద్య ఖర్చుల చెల్లింపులను మరింత సులభతరం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేలాదిమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి చేకూరిందని అన్నారు.తులం బంగారం ఏమైంది?..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పారని అది ఇప్పటివరకు అమలు కాలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను నిలిపివేయడంతో అన్నదాతలు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతు భరోసా పథకం కూడా అందరికీ రావడం లేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో.. బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ప్రజలంతా మళ్ళీ ముక్తకంఠంతో కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే పోలీసు కేసులు పెట్టి వేధిస్తున్నారని, కేసులతో, అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట మాజి మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్ రావు, మాజి ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, మాజి జడ్పీటీసీ వనమాల సాదవ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, వీణవంక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గా రమేష్...




**దేవరకద్ర ప్రతినిధి,జులై 04(మన వార్త జి.రవికుమార్)**

వనపర్తి జిల్లా మదనాపురం మండలం నెల్విడి గ్రామానికి చెందిన దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన యూత్ ప్రధాన కార్యదర్శి గా రమేష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా... దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి రమేష్ ను అభినందించి,శాలువాతో సన్మానించి,ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీకి కార్యకర్తలకు వారధిగా ఉండాలని కోరుతూ యువతను ప్రోత్సాహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యస్.లక్ష్మీకాంత్ రెడ్డి,మాజి ఎంపీపీ మహదేవన్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరక్టర్ విజయ్,మజీ సర్పంచ్ కొండన్న , శ్రీధర్ రెడ్డి,మజీ ఉపసర్పంచ్ శ్రీను,మారుతయ్య,నెల్విడి గ్రామ పార్టీ అధ్యక్షులు బేరి కొండన్న, సురేందర్ బాబు,వెంకటేష్, కురుమన్న,ఆంజనేయులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ సీజ్...



**ఇల్లంతకుంట జులై 04 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సోమారం పేట రేషన్ షాపును శుక్రవారం రోజున సీజ్ చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ బొబ్బిలి సత్యనారాయణ తెలిపారు.వివరాల ప్రకారం సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ వెంకటేశ్వర్లు,సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ బొబ్బిలి సత్యనారాయణ,ఇల్లంతకుంట డిప్యూటీ తాహసిల్దార్ సురభి సత్యనారాయణ,గిర్ధవార్ సంతోష్ కుమార్ కలిసి శుక్రవారం రోజున సోమారం పేట రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేయగా స్టాక్ లో నాలుగు క్వింటల సన్న బియ్యం నిల్వలో తేడా రావడంతో ఆ షాపును సిరిసిల్ల సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ పంచనామ నిర్వహించి రేషన్ షాపును సీజ్ చేశామని తెలిపారు.

## ఎస్ ఆర్ కాలేజీ అనుబంధ హాస్టల్లో డ్రగ్స్ కంట్రోల్ టీం తనిఖీలు



**హసన్ పర్తి జులై 04(మనవార్త ప్రతినిధి):** డ్రగ్స్ నియంత్రణలో భాగంగా వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు డ్రగ్ కంట్రోల్ విభాగం పోలీసులు శుక్రవారం కిట్స్, ఎస్.ఆర్ కళాశాలలకు అనుబంధంగా ఉన్న హాస్టల్స్‌లో పోలీస్ శునకాలతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు హాస్టల్స్ బస చేసిన విద్యార్థులను బ్యాగ్‌లను తనిఖీ చేయడంతో పాటు వారి వ్యక్తిగత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో సీఐ సతీష్, ఎస్ ఐ దేవేందర్,ఆర్ఐ శివ కేశవులు, ఆర్ఎస్ఐలు మనోజ,పూర్ణ తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగులో రైతులను ప్రోత్సహించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..**
**-హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో ఆయిల్ పామ్ వంట సాగుపై ఉద్యాన, వ్యవసాయ, పట్టు పరిశ్రమ శాఖల అధికారులతో సమావేశం..**

**హనుమకొండ జులై 04(మనవార్త ప్రతినిధి):** జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగులో రైతులను ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు తీసుకోవాల్సిన చర్యలు,రైతులకు ప్రోత్సాహంపై ఉద్యాన,వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో ఆయిల్ పామ్ పంట సాగు గురించిన వివరాలను ఉద్యాన శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యతను రైతులకు అధికారులు తెలియజేస్తూ జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగయ్యే విధంగా కృషి చేయాలన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్ పాం పంట సాగును వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు ప్రోత్సహించాలన్నారు.పైలెట్ ప్రాజెక్టుగా ఉన్న ఆయిల్ పాం స్కీం ఈ సంవత్సరంతో ముగుస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెరికల్చర్ లో ప్రగతి సాధించాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారులతో ఈ సీజన్లో పంటల సాగు,పంటల నమోదు,రైతు బీమా,పీఎం కిసాన్ గురించి కలెక్టర్ సమీక్షించారు. సమావేశం అనంతరం ఉద్యాన శాఖకు సంబంధించిన బుక్ లెట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్,జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ,సెరికల్చర్ అధికారులు సంజీవరావు,వెంకన్న,మండల వ్యవసాయ అధికారులు,ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేవైసీస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి వేడుకలు



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 4, మనవార్త.**
తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 79 వర్ధంతి శుక్రవారం చెంగిచెర్ల గ్రామంలో కేవైసీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరిగే నరసింహ కురుమ, చెంగిచెర్ల కురుమ సంఘం అధ్యక్షులు పర్వతాలు, కేవైసీఎస్ చెంగిచెర్ల అధ్యక్షులు కడగంచి కిరణ్ కురుమ, ఉపాధ్యక్షులు కర్రె వెంకటేష్ కురుమ, ఆర్గనైజర్ ఆవుల బీరప్ప కురుమ, చిందం రాజు కురుమ, కుండే సతీష్ కురుమ, యాదవ రాజు, వినయ్, సిర వెంకటేష్, నరిగే రమేష్, కడకంచి బీరయ్య, నోముల యాదగిరి, బండ యాదగిరి, జల్ది సిద్ధులు, బిక్షపతి, వీరితోపాటు మరి కొంతమంది సభ్యులు పాల్గొనడం జరిగింది.

# నాయకులు మారినా ముంపు ప్రాంతాల్లో కంపు పోలేదు




**జమ్మికుంట, జులై 04( మన వార్త ప్రతినిధి):**
వర్షాకాలం వచ్చిందంటే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, రామన్నపల్లె, కృష్ణ కాలనీలోని ప్రజలు అరచేతిలో తమ ప్రాణాలను పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ బతకాల్సిన దుస్థితి నెలకొంది అని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు విమర్శించారు.పట్టణంలోని ముంపు ప్రాంతాలలో వర్షాకాలం వరద నీటితో ముప్పు పొంచి ఉందని పార్టి శ్రేణులతో కలసి గాంధీ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు నిరసన తెలిపారు.అనంతరం కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా పరిస్థితిలో మార్పు లేదు, నాయకులు మారినా ముంపు ప్రాంతాల్లో కంపు పోలేదని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గెలిచిన దగ్గరినుండి నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, వెయ్యి కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన కౌశిక్ రెడ్డి కనీసం తన ఎమ్మెల్యే నిధులు నుంచి ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు. మున్సిపల్ కమిషనర్ రెండు ఆర్థిక సంవత్సరాల పన్ను వసూలు ముందుగానే ప్రజల ముక్కు పిండి వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వం నుండి ప్రశంస పత్రంతో పాటు పారితోషికంగా మూడు కోట్ల రూపాయలను మున్సిపాలిటీ కి ఇచ్చిందని, ఆ నిధులు వరద ముంపు ప్రాంతాల్లో కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు, నాయకులు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రమా రెడ్డి , కోరే రవి, అప్పం మధు, బచ్చు శివ కుమార్, వేముల జగన్, మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్, కనుమల్ల లక్ష్మి, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, రామస్వామి, రాజేష్, రాకేష్ ఠాకూర్, కైలాసకొటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, మేడిపల్లి మహేష్, బోనగిరి ప్రణీత్, కొలకాని అరవింద్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్,శ్రీవర్తి ప్రవీణ్, మేక సుధాకర్ రెడ్డి, పోలు వెంకటేష్, మంథని అశోక్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి, కొండ్ర సులోచన, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**జమ్మికుంట, జులై 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డుకు చెందిన అల్లపు చంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎనిమిదో వార్డ్ ఇంచార్జ్ పిడుగు భాగ్య శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన అల్లపు లక్ష్మి కి 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అల్లపు లక్ష్మి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..



**జమ్మికుంట, జులై 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డు పంచముఖ హనుమాన్ దేవాలయం దగ్గర ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు నక్క మణి ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ నిరుపేదల కల ఇంటి నిర్మాణం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని మొదటి నుండి ఇప్పటి వరకు ఇందిరమ్మ పేరిట నిరుపేదలకు ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ వల్లనే అభివృద్ధి జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యగ్గని శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొనడం జరిగిన.

## చల్ల హరి శంకర్ ను సన్మానించిన జ్యోతి నగర్ మున్నూరు కాపు సంఘం





**కరీంనగర్,జులై 04( మన వార్త ప్రతినిధి):**
ఇటీవల జరిగిన మున్నూరు కాపు రాష్ట్ర ఎన్నికలలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా నియామకమైన చల్ల హరి శంకర్ ని జ్యోతి నగర్ మున్నూరు కాపు సంఘ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కొత్త అనిల్ కుమార్, దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రమంతా ఒకే కులం ఒకే సంఘం అనే నినాదంతో ముందుకు వెళుతూ మున్నూరు కాపుల ఐక్యతను చాటాలని. అలా ఐక్యత ఉన్నప్పుడే రాజ్యాధికారం మన సొంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంలోనే జ్యోతి నగర్ మున్నూరు కాపు సంఘ సభ్యులను అభినందిస్తూ ప్రభుత్వం ద్వారా సంఘ భవనానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని" తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దూలూరు జగన్మోహన్ రావు,నరాల హరికృష్ణ, నరెడ్ల గోపి, కొట్టె శ్రీనివాస్, అద్దంకి మహేందర్, మిడిదొడ్డి నవీన్ కుమార్ , గుమ్మడి శ్రీనివాస్, రాచమల్ల రాజు,మాదాసు సంజీవ్ , చింటూ,ఆదర్శ్ , రాజ్ కుమార్, జిలోజి శ్రీనివాస్ , లింగమూర్తి తోపాటు మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య..



**ఇల్లంతకుంట జులై 4 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో పురుగుల మందు తాగి వివాహిత బలవన్మరణానికి పాల్పడింది.స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం తిప్పాపూర్ గ్రామానికి చెందిన ఎగుర్ల ఐశ్వర్య (22) అనే మహిళ అప్పుల బాధతో జీవితం మీద విరక్తి చెంది బుధవారం రోజున తన ఇంటిలో గడ్డి మందు తాగగా గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేట ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రోజున మృతి చెందింది.మృతురాలికి 17 నెలల బాబు ఉన్నాడని తెలిపారు.మృతురాలి తండ్రి అయిన పోశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# సహకార సంఘం వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన



**జమ్మికుంట, జులై 04( మన వార్త ప్రతినిధి):**
భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ 4వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సహకార వ్యవస్థ పరిచయం మరియు అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 అవగాహన కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ తో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని సహకార వ్యవస్థ గురించివిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఎం ఈ వో హేమలత, ప్రసన్న , సింగిల్ విండో డైరెక్టర్ లింగయ్య ,సీ ఈ ఓ రవి,పాటశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.